
# జియగూడ కృష్ణవేణి పాఠశాల యజామ్యాం పై విద్యా శాఖ అధికారుల చర్యులు శూన్యం

## రాజకీయ వత్తిళ్ళు కారణమా.?లేక పాఠశాల మాముళ్ల మత్తా..!




**నాంపల్లి,హైదరాబాద్,ఫిబ్రవరి13(సూర్యరేఖ)** పాఠశాలలో సౌకర్యాల పేరుతొ అడ్డగోలుగా ఫీజులు వాసులు చేస్తు,విద్యార్థుల పట్ల పాఠశాల యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగా జియాగూడ దుర్గానగర్ కు చెందిన విద్యార్థి 5వ తరగతి జియాగూడ జోషిగల్లిలోని కృష్ణవేణి టాలెంట్ హైస్కూల్ లో చదువుతున్నాడు.కాగా మంగళవారం స్కూల్ కు వెళ్లిన విద్యార్థిపై తోటి విద్యార్థి దాడి చేసి తలపగల గొట్టగా కుట్లు పడి ప్రవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందాడు.ఈ విషయమై విద్యాశాఖా డెప్యూటీ ఈఓని వివరణ కోరగా ఉపాధ్యాయుడిని బాద్యులుగా చూపుతూ తొలగించడం జరిగిందని వివరణ ఇస్తూ పాఠశాల విధుల నుండి ఉపాధ్యాయుడిని తొలగించిన ఉత్తరం పంపడం జరిగింది.మరి పాఠశాల యాజమాన్యంపై విద్యశాఖ అధికారులు చర్యలు తీసుకోక పోవడానికి కారణం రాజకీయ వత్తిళ్ళు కారణమా.?లేక పాఠశాల యాజమాన్యం మాముళ్ల మత్తా.?అని విశ్లేషకులు,స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.


The Legend in the field of School Education
KRISHNAVENI HIGH SCHOOLS
(Recognised by Govt. of T.S.)
BRANCH : JIYAGUDA

TERMINATION LETTER

Date: 12-02-2026

Ms. Preethi
Teacher
KRISHNAVENI TALENT SCHOOL

Subject: Termination Due to Negligence towards Students

This is to inform you that your services as a teacher at KRISHNAVENI TALENT SCHOOL are terminated with immediate effect due to negligence towards students and failure to perform assigned duties responsibly.

Despite prior verbal instructions, there has been no improvement in your conduct. Such negligence is against the rules and standards of our institution and cannot be tolerated.

You are directed to handover all school property and responsibilities immediately. Final settlement, if any, will be made as per school policy.

By Order of the Management,

HEAD MASTER
KRISHNAVENI HIGH SCHOOL
HYD-ASF1-003-0018
RC No. 14334/A2/ETR/2023
JIYAGUDA, HYDERABAD.

## కిష్టాపూర్ లో ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ..



**ధన్వాడ,ఫిబ్రవరి13(సూర్యరేఖ)** ధన్వాడ మండలం కృష్ణాపూర్ గ్రామంలో శుక్రవారం ఇందిరమ్మండ్లకు భూమి పూజ చేశారు. గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులకు సర్పంచ్ కొండయ్య ప్రత్యేక పూజలు నిర్వహించి భూమి పూజ నిర్వహించారు.నిరుపేదల కోసం మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని పూర్తి చేసుకొని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ కోరారు ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు గోపాల్ రెడ్డి,గ్రామ కార్యదర్శి రాఘవేందర్ గౌడ్,శ్రీనుతో పాటుగా పలువురు పాల్గొన్నారు.

## బ్యాంకింగ్ సేవల పట్ల ఖాతాదారులు జాగ్రత్త వహించాలి..

**సెంట్రల్ బ్యాంక్ మేనేజర్ సుమన్**



**వెల్దుర్తి,ఫిబ్రవరి13(సూర్యరేఖ)** బ్యాంకింగ్ సేవలు మరియు వ్యక్తిగత వివరాల పట్ల ఖాతాదారులు జాగ్రత్తలు వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని వెల్దుర్తి సెంట్రల్ బ్యాంక్ మేనేజర్ సుమన్ అన్నారు.లాట్రసి వారం సందర్భంగా సెంట్రల్ బ్యాంక్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక అంబేద్కర్ చౌరస్తా నుండి 2కె కార్యక్రమాన్ని బ్యాంక్ అధికారులు,ఉపాధ్యాయులు,విద్యార్థులతో కలిసి 2కె రన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఖాతాదారులు బ్యాంకుల ద్వారా జరిగే లావాదేవీలు మరియు వ్యక్తిగత వివరాలు పంచుకోవడంలో జాగ్రత్తలు వహించాలని అన్నారు.ఖాతాదారులు సురక్షిత బ్యాంకింగ్ విధానం ప్రోత్సహించడం బ్యాంకింగ్ సేవల వినియోగంలో జాగ్రత్తలు పాటించేలా చైతన్యం కల్పించడం మరియు డిజిటల్ లావాదేవీలలో భద్రత ప్రమాణాలను వివరించడం ప్రస్తుతం పెరుగుతున్న సైబర్ మోసాలు డిజిటల్ అరెస్టులు వంటి ఆర్థిక నెలల నివారణపై ప్రజలు స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలన్నారు.అలాగే కేవైసీ ప్రక్రియల ప్రాముఖ్యత ఖాతాదారుల తమ వ్యక్తిగత మరియు బ్యాంకింగ్ వివరాలను సకాలంలో సవికరించుకోవాల్సిన అవసరం అనధికారిక వ్యక్తులతో ఓటీపీ.మరియు పిన్ వంటివి గోపికమైన సమాచారం పంచుకోవద్దని తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్యాంక్ సిబ్బంది పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# పట్టణ పరిధిలో రాత్రి 7గంటలతరువాత వాహనాలు నడపాలంటే భయమేస్తోంది

**వాహనాల హెడ్లైట్ కు సగం వరకు బ్లాక్ పెయింట్, స్టిక్కర్ అమలు చేయండి..**



**నాంపల్లి,హైదరాబాద్,ఫిబ్రవరి13(సూర్యరేఖ)** గ్రేటర్ హైదరాబాద్ పట్టణంలో రోడ్లపై రాత్రి సమయంలో వాహనాలు నడపడం భయంగా ఉందని పలువురు సీనియర్ సిటిజన్స్ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ...రోడ్లపై రాత్రి సమయంలో ఎదురొచ్చే ప్రతి వాహనం తన ఇష్టమొచ్చినట్టు పవర్ఫుల్ ఎల్.ఈ.డి లైట్స్ అమర్చుకోవడం కారణంగా వాహనాల ఎల్.ఈ.డి లైట్ల కాంతి వల్ల కళ్లు కనిపించడం లేదని,తద్వారా ప్రమాదాల భారిన పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో వాహనాల హెడ్లైట్,కు సగం వరకు బ్లాక్ పెయింట్ గాని బ్లాక్ స్టిక్కర్ వేసేవారని గుర్తు చేశారు.ఆర్.టి.ఓ లేఖ పోవడం వల్ల భారీగా వెలువడే ఎల్.ఈ.డి లైట్ల కాంతి వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉందని,వాహనాల హెడ్లైట్,కు సగం వరకు బ్లాక్ స్టిక్కర్ గాని పెయింట్ వేయాలనే రూల్ పునరుద్ధరించాలని ప్రభుత్వ సంభందిత శాఖను కోరుతున్నామని తెలిపారు.

# శ్రీభ్రమరాంబమల్లికార్జున స్వామికి రుముడితో శివ స్వాముల ప్రయాణం



**నాంపల్లి,హైదరాబాద్,ఫిబ్రవరి13 (సూర్యరేఖ)** కార్వాన్,అల్లూరి సీతారామరాజునగర్ లోని శ్రీశ్రీశ్రీ భూలక్ష్మిబావి మైసమ్మ దేవాలయ ప్రాంగణంలో భాగ్యనగర్ శివదీక్ష స్వాములు శ్రీభ్రమరాంబ మల్లికార్జున స్వామికి ఇరుముడి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ ఇరుముడి కార్యక్రమంలో శివదీక్ష గురుస్వామి బురుజుల వెంకటేష్,బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యాలయ సహా కార్యదర్శి శివదీక్ష గురుస్వామి ప్రభు పూజారి,కొండన్న శివకుమార్ రమేష్ అంజి, నాగరాజు రామకృష్ణ శివశంకర్ పూజారి వీరాంజనేయ శివస్వాములు తదితరులు పాల్గొని శ్రీశైలం యాత్ర ప్రయాణం మొదలు పెట్టారు.

# ఏడుపాయల జాతర పెండింగ్ పనులు పూర్తి చేయాలి





**భక్తులకు అసౌకర్యకం కలుగకుండా చర్యకు చేపట్టాలి..**

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**కొల్చారం,ఫిబ్రవరి13(సూర్యరేఖ)** మెదక్ జిల్లాలో ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన ఏడుపాయల జాతరకు వచ్చేభక్తులకు అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టాలని,ఏడుపాయల జాతర పెండింగ్ పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం ఏడుపాయల జాతర ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...భక్తులకు అసౌకర్య కలవకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ట్రాఫిక్,త్రాగునీరు,పార్కింగ్ పార్కింగ్,సంస్కృతిక కార్యక్రమాలు దర్శన ఏర్పాట్లు,ఇతర పెండింగ్లో ఉంటే త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.ఈ సంవత్సరం జాతరకు దాదాపు పది లక్షల మంది భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్నందున వారికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి జాతరను ప్రశాంతంగా ముగించాలన్నారు. అన్ని శాఖల సమన్వయంతో పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో వీరేశం,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రామాంతపూర్ చిన్న చెరువు అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి..

**హైడ్రా కమీషనర్ రంగనాథ్ ని కలిసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**




**ఉప్పల్,ఫిబ్రవరి13(సూర్యరేఖ)** రామంతాపూర్ డివిజన్ ఇంద్రానగర్ చిన్నచెరువు అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ హైడ్రా కమిషనర్ రంగనాథ్ ని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శుక్రవారం కలిసి వినతి పత్రం అందజేశారు.చెరువులో పూడిక తీయటం,చెరువు చుట్టూ ఉన్న వ్యర్ధాలను తొలగించటం,అలాగే ఫెన్సింగ్ వెయ్యాలని బ్యూటీఫికేషన్,పబ్లిక్ కి వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలని కోరుతూ హైడ్రా కమీషనర్ రంగనాథ్ కి వినతి పత్రం అందజేసి సమస్యలను వివరంగా వివరించారు.సానుకూలంగా స్పందించిన కమీషనర్ సాధ్యమైనంత త్వరగా నిధులు సమకూరేలా ఏర్పాటు చేస్తాం అన్నారు. మెయిన్ రోడ్ రామంతాపూర్ చెరువు సుందరీకరణ కోసం రూ.19 కోట్లు మంజూరు చేసినందుకు కమీషనర్ కి ఎమ్మెల్యే ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు గంథం నాగేశ్వరావు సూరం శంకర్,చాంద్ పాషా,ఆపిల్ శ్రీను ,మారుతీ ప్రేమ్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి పైప్ లైన్ పగిలి నీరు వృధా..



**మందమర్రి,ఫిబ్రవరి13(సూర్యరేఖ)**ఏరియాలోని సింగరేణి ఉన్నత పాఠశాల మైదానం గోడ వెనుకాల పైప్ లైన్ ధ్వంసమై నీరు ఏరులై పారుతూ త్రాగునీరు వృధాగా పోతుంది.గత వారం రోజులుగా నీరు వృధాగా పోతున్నా సింగరేణి సివిల్ అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడం విడ్డూరంగా ఉందని స్థానిక ప్రజలు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు నీరు వృధాగా పోకుండా పైప్లైన్ కు మరమ్మతులు చేపట్టి తాగునీటి సరఫరాను పునరుద్ధరించాలని స్థానికులు కోరుకుంటున్నారు.

## శ్రీవెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్,ఫిబ్రవరి13 (సూర్యరేఖ)** నాచారంలోని శాంతి గార్డెన్ లో రమేష్ లక్ష్మీ దంపతులు వారింట్లో నిర్వహించిన శ్రీవెంకటేశ్వర స్వామి కళ్యాణం లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొని తీర్థ ప్రసాదాలు తీసుకొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... శ్రీనివాసుని కృప ఉప్పల్ ప్రజలందరిపై సదా ఉండాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో మనోజ్, లక్ష్మణ్,బారాస నాయకులు సాయిజెన్ శేఖర్, విఠల్ యాదవ్,కట్ట బుచ్చన్నగౌడ్,చంద్రశేఖర్,ఎర్రం శ్రీనివాస్ రెడ్డి,శ్రీధర్, నికిల్,రోహిత్ వాసు కిట్టు,తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉపాధ్యాయులై మురిసిన వేళ..




**వెల్దుర్తి,ఫిబ్రవరి13(సూర్యరేఖ)** మండల కేంద్రమైన వెల్దుర్తి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఉపాధ్యాయుల దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో చదువుకునే విద్యార్థులు ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు చక్కగా పాఠాలు చెబుతూ ఉపాధ్యాయులను ఆకర్షించారు.ఇందులో కలెక్టర్ గా ఆర్ లిపికా,ఆర్ జేడిగా జె.శ్రీలేఖ,డీఈఓగా ఎన్.రుచిత,మరియు ఉపాధ్యాయులుగా ఎన్. రేశ్వంత్,సుస్మిత,అక్షయ,పల్లవి,సాయి ప్రదీప్, విజయసాయి,లు ఉన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాంబయ్య. ఉపాధ్యాయులు వెంకటస్వామి నరసింహారెడ్డి, చార్లెస్, జయసుధ పద్మజ,అమూల్య,రాధిక,లు పాల్గొన్నారు.

# బీరప్పగడ్డ వార్డులో దోమల నివారణకు ఫాగింగ్ యంత్రం ఏర్పాటు చేసిన ఇర్షాద్ ఖాన్(ఉప్పల్ ఖాన్)





**ఉప్పల్,ఫిబ్రవరి13(సూర్యరేఖ)** బీరప్పగడ్డ వార్డులో ప్రజలు దోమల సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో స్థానిక యువనాయకుడు ఇర్షాద్ ఖాన్(ఉప్పల్ ఖాన్)తన స్వంత ఖర్చులతో ఫాగింగ్ యంత్రాన్ని ఏర్పాటు చేశారు. ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని చేపట్టిన ఈ కార్యక్రమం స్థానిక ప్రజల నుండి విశేష ఆదరణ లభించింది. ఈ ఫాగింగ్ యంత్రం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై యంత్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రజల సమస్యలను స్వయంగా గుర్తించి పరిష్కరించడానికి ముందుకు రావడం అభినందనీయమని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇర్షాద్ ఖాన్ ప్రజల సంక్షేమం కోసం మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఇర్షాద్ ఖాన్ మాట్లాడుతూ... బీరప్పగడ్డ వార్డు ప్రజల ఆరోగ్యం తనకు అత్యంత ముఖ్యమని,దోమల వల్ల వచ్చే వ్యాధులను అరికట్టేందుకు నిరంతరం చర్యలు తీసుకుంటానని తెలిపారు. అవసరమైతే మరిన్ని ఫాగింగ్ కార్యక్రమాలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పవన్ గౌడ్ దత్తు జయమ్మ అనిత అనుష గోరమ్మ శరత్ అజీమ్ జునైద్ యాసీన్ అల్తాఫ్,ఆమర్,ఫహీమ్ అఫ్జల్, మొహ్సిన్ ఆసిఫ్ కిట్టు,శశి సాయి తదితరులు పాల్గొన్నారు. అలాగే వార్డు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ద

# జిల్లాలో ప్రశాంతంగా మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ

**జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల,ఫిబ్రవరి13(సూర్యరేఖ)** 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఓట్ల లెక్కింపు ప్రక్రియ జిల్లాలో ప్రశాంతంగా జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం జిల్లాలోని క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలోని సూపర్ బజార్ ఏరియాలో గల ఆర్.కె.సి.ఓ.ఎ.క్లబ్ లో ఏర్పాటు చేసిన ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని ప్రత్యేక అధికారి, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు,మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్, మండల తహసిల్దార్ పనకంటి సతీష్ కుమార్ శర్మ, బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలోని బజార్ ఏరియాలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని బెల్లంపల్లి ఎ.సి.పి. రవికుమార్,మున్సిపల్ కమిషనర్ సంపత్, చెన్నూర్ మున్సిపల్ పరిధిలోని చెన్నూర్ పట్టణంలో గల అటవీశాఖ కార్యాలయం వెనుక ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని జైపూర్ ఎ.సి.పి. వెంకటేశ్వర్లు ప్రత్యేక అధికారి,జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, మున్సిపల్ కమిషనర్ మురళీ కృష్ణలతో కలిసి సందర్శించి ఓట్ల లెక్కింపు





ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో ఒక ఇబ్బందిగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఓట్ల లెక్కింపు కొరకు మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల కౌంటింగ్ కొరకు అదనపు సిబ్బందితో కలిపి 66 మంది కౌంటింగ్ సూపర్వైజర్లు,132మంది కౌంటింగ్ సహాయకులు బెల్లంపల్లి మున్సిపాలిటీకి అదనపు సిబ్బందితో కలిపి19మంది కౌంటింగ్ సూపర్వైజర్లు,37మంది కౌంటింగ్ సహాయకులు, చెన్నూరు మున్సిపాలిటీకి అదనపు సిబ్బందితో కలిపి10మంది కౌంటింగ్ సూపర్వైజర్లు,20 మంది కౌంటింగ్ సహాయకులు క్యాతనపల్లి మున్సిపాలిటీకి అదనపు సిబ్బందితో కలిపి 24మంది కౌంటింగ్ సూపర్వైజర్లు,48 మంది కౌంటింగ్ సహాయకులు, లక్షెట్టిపేట మున్సిపాలిటీకి అదనపు సిబ్బందితో కలిపి 9మంది కౌంటింగ్ సూపర్వైజర్లు,18మంది కౌంటింగ్ సహాయకులను రాండమైజేషన్ ప్రక్రియ ద్వారా కేటాయించడం జరిగిందని తెలిపారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో సజావుగా సాగేలా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అజ్మత్ నగర్ లో రూ.1కోటితో ఇరిగేషన్ నాలాపై వంతెన పనులను పర్యవేక్షించిన మాజీ కార్పొరేటర్ బన్నాల గీతప్రవీణ్





**వంతెన పనులను త్వరిత గతిన పూర్తి చేస్తున్న కాంట్రాక్టర్ ను అభినందించిన మాజీ కార్పొరేటర్ బన్నాల గీత**

**ఉప్పల్,ఫిబ్రవరి13(సూర్యరేఖ)**చిల్కానగర్ డివిజన్లోని అజ్మత్ నగర్ కాలనీలో ఇరిగేషన్ నాలాపై రూ. 1కోటితో నిర్మిస్తున్న వంతెన పనులను చిల్కానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యురాలు బన్నాల గీతప్రవీణ్ ముదిరాజ్ జిహెచ్ఎంసి అధికారులు, కాలనీ వాసులతో కలిసి పర్యవేక్షించారు. అనంతరం గీతాప్రవీణ్ మాట్లాడుతూ...అజ్మత్ నగర్ కాలనీలో రూ. 1కోటితో నిర్మిస్తున్న ఇరిగేషన్ నాలాపై వంతెన పనులు వేగంగా సాగుతున్నాయని,చిల్కానగర్ డివిజన్ ప్రజలు ఈ వంతెన నిర్మాణం ద్వారా చిల్కానగర్ ప్రధాన రహదారిలో రూ. 6కోట్లతో నిర్మిస్తున్న 1000ఎంఎం.డయ ట్రంక్ లైన్ పనులకు ఎటువంటి అంతరాయం కలగకుండా డివిజన్ ప్రజలకు కూడా చిల్కానగర్, బోడుప్పల్ నుండి సికింద్రాబాద్ వైపు వెళ్లే ప్రజలకు ఈ ఆల్టర్నేట్ రోడ్డుని ఉపయోగించుకునే విధంగా దీన్ని ఒక ప్రణాళిక బద్ధంగా చిల్కానగర్ మెయిన్ రోడ్ ట్రంక్ లైన్ కంటే ముందు ఈ వంతెన పనులు పూర్తి చేయాలన్న ఉద్దేశంతో ఈ పనులు వేగంగా చేపడుతున్నామని, వీలైనంత తొందరలో వంతెన పనులు పూర్తయ్యే విధంగా అన్ని చర్యలు చేపడతామని అన్నారు. వంతెన పనులు త్వరితగతిన పూర్తి చేస్తున్నందుకు కాంట్రాక్టర్ జిహెచ్ఎంసి అధికారులను కార్పొరేటర్ గీతా ప్రవీణ్ అభినందించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్




పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ అజ్మత్ నగర్ కాలనీ అధ్యక్షులు అతిశేష రాథోడ్ విశతాట్ ఎన్క్లేవ్ అధ్యక్షులు అమరేందర్ రెడ్డికాలనీ సభ్యులు గోపాలరావు,సునీల్,ప్రకాష్, పూర్ణచందర్ నాయకులు ముద్దం శ్రీనివాస్ బాలకృష్ణ గౌడ్ గోపినందన్,శ్యామ్,తదితరులు పాల్గొన్నారు.

## కొండాపూర్ లో మేరా యువభారత ఆధ్వర్యంలో క్రీడా పోటీలు..





**ధన్వాడ,ఫిబ్రవరి13(సూర్యరేఖ)** కేంద్ర యువజన సర్వీసులు, క్రీడలశాఖ సౌజన్యంతో మేరా యువ భారత్-మహబూబ్ నగర్ ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా స్థాయి క్రీడా పోటీలు శుక్రవారం ధన్వాడ మండలం కొండాపూర్ లోని పీఎం శ్రీగిరిజన గురుకులంలో అట్టహాసంగా ప్రారంభ మయ్యాయి. ముఖ్యఅతిథులుగా ఉమ్మడి మహబుబ్ నగర్ జిల్లా యువజన అధికారి వి.కోటా నాయక్ గురుకులం ప్రిన్సిపల్ ఎం.రాజారాం ఈ క్రీడా పోటీలను ప్రారంభించారు. కబడ్డీ,వాలీబాల్,నెట్ బాల్, పోటీలలో గెలిచిన వారికి మేమెంటో సర్టిఫికెట్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... క్రీడలు శారీరిక ధారుడ్యానికి మానసిక వికాసానికి ఉపయోగపడతాయని చెప్పారు. కార్యక్రమంలో నెట్ బాల్ కోచ్ డాక్టర్ రామ్మోహన్ గౌడ్,పీఈటీ ఆంజనేయులు అధ్యాపకులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రేమికుల దినోత్సవం నాడు ప్రేమికులకు రక్షణ కల్పించాలి..

**ప్రేమికులను,వాలెంటైన్స్ డే వ్యతిరేకించే హిందూ సంస్థలను నిషేధించాలి..**
**క్రైస్తవ మత ప్రబోధకులు సెయింట్ "వాలెంటైన్"దిష్టి బొమ్మలు దగ్ధం చేస్తే ఖబర్దార్..**
**ప్రేమికుల దినోత్సవం రోజు మతవిద్వేష చర్యలను ఖండించాలి..**
**జెరూషలేం మత్తయ్య,అధ్యక్షులు,క్రైస్తవ ధర్మ ప్రచార పరిరక్షణ సమితి..**




**హైదరాబాద్, ఫిబ్రవరి13 (సూర్యరేఖ)** ఫిబ్రవరి-14న వాలెంటేన్ డే-ప్రేమికులరోజు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు శాంతిభద్రతలను కాపాడంలో మందస్తు చర్యలు తీసుకోవాలని, ప్రేమికుల దినోత్సవం రోజు మత విద్వేష చర్యలను ఖండించాలి..కాంగ్రెస్ పార్టీ సెక్యులర్ రాజ్యాంగ విలువలను ప్రేమికుల హక్కులను కాపాడాలని క్రైస్తవ ధర్మ ప్రచార పరిరక్షణ సమితి అధ్యక్షులు జెరూసలేం మత్తయ్య విజ్ఞప్తి చేశారు. క్రైస్తవ మతం విచ్చల విడితనం,విశృంఖలత్వం,అసభ్యతను ప్రోత్సహించాము. కేవలం నిజమైన ప్రేమికులను, కులాంతర,మతాంతర వివాహాలను సామజిక బాధ్యత గల,ప్రేమికులకు చట్టపరమైన రక్షణ,భద్రతా కలిపిస్తాం..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,డిజిపి శివధర్ రెడ్డి శనివారం రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడా కూడా క్రైస్తవ మత ప్రభోధకులు సెయింట్ వాలెంటైన్ గారి దిష్టి బొమ్మలు,చిత్ర పటాలు కాల్చివేయడం కానీ చేయకుండా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి కులాంతర, మతాంతర వివాహాల ప్రోత్సాహకాల మొత్ ప్రభుత్వ సహాయం 3లక్షలు వరకు పెంచాలి, ప్రభుత్వ ఉద్యోగులు స్వయం ఉపాధి రుణాలు మంజూరు చేయాలని. కుల వివక్ష రూపుమాపేందుకు కృషి చేయాలని బీజేపీ,ఆర్ఎస్ఎస్,విహెచ్ పి, భజరంగ్ దళ్ వంటి హిందుమతవాద సంస్థలు "ప్రపంచ ప్రేమికుల దినోత్సవం రోజున ప్రేమికులను ,యువతి యువకులను ఇళ్ళనుండి బయటకు రాకుండ,పార్కులలోనికి యువతీ యువకులు,తాజా,ప్రేమ వివాహం చేసుకున్న మాజీ దంపతులు ప్రభుత్వ పార్కులకు రాకుండా కనీసం సాదరణ ప్రజలు రాకుండా అడ్డుకొని భయానక వాతావరణం సృష్టిస్తూ తాలిబొట్లు చేతపట్టుకొని ప్రేమికులకు బలవంతపు పెళ్ళిల్లు చేస్తూ యువతి యువకుల మానవ హక్కులకు బావవ్యక్తీకరణ స్వేచ్చకు,నిజమైన ప్రేమికుల హక్కులకు విఘాతం కల్గిస్తూ చట్టాన్ని చేతులకు తీసుకుంటున్నారు. ఈ మేరకు గురువారం కోటి విశ్వ హిందు పరిషత్ కార్యాలయంలో పత్రికా సమావేశం నిర్వహించారు. హిందూ మతోన్మాదులు పోలీసు మున్సిపల్ రెవెన్యూశాఖలనూ ముఖ్యంగ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రభుత్వాన్ని కూడా శాసించే స్థాయిలో బహిరంగంగా ప్రేమికులను అడుక్కుంటూ, ప్రభుత్వ పార్కులకు ప్రజలు రాకుండా అడ్డుకుంటున్నారు. మతోన్మాదంతో రెచ్చిపోతున్న వి హెచ్ పి భజరంగ్ దళ్ సంస్థలను ఈ సంవత్సరము తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కట్టడి చేయాల్సిందిగా డిమాండ్ వేశారు. ఈ మేరకు హోంమంత్రి డిజిపి హైదరాబాద్ పోలీసు,సైబరాబాద్ పోలీసు,రాచకొండ పోలీసులకు తదితరులకు వినతి పత్రాలు క్రైస్తవ ధర్మ ప్రచార పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఈ మెయిల్,వాట్సాప్ ద్వారా పంపినట్లు ఆయన తెలిపారు. కేవలం ప్రపంచ ప్రేమికుల దినోత్సవం నకు కారకులు " సెయింట్ వాలెంటెన్ అనే వ్యక్తి "క్రైస్తవ మతగురువు "అయిన కారణంగానే హిందు మతవిష సంస్థలు ఈ విదంగా క్రైస్తవ మత వ్యతిరేకతను ,తమ హిందూ మత విష సంస్కృతిని చాటుతూ సెయింట్ వాలెంటైన్ దిష్టి బొమ్మలు దగ్ధం చేస్తున్నారు.

# మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీదే హవా



**నిజాంపేటలో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు..**

**నిజాంపేట,ఫిబ్రవరి13(సూర్యరేఖ)**తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలుపొందడంతో నిజాంపేట మండల కేంద్రంలో శుక్రవారం మండల కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ టపాకాయలను పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ అమర సేనా రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్నటువంటి అభివృద్ధి పనులకు ప్రజలు పట్టం కట్టారని అలాగే మెదక్ లో ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు హనుమంతరావు,లు చేస్తున్న అభివృద్ధికి ప్రజలు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకే ఓటేశారన్నారు.రానున్న జడ్పిటిసి ఎంపిటిసి స్థానాలలో మెదక్ నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయమన్నారు. మళ్లీ రానున్నది ఇందిరమ్మ రాజ్యమే అని ఇది ముమ్మాటిగా పేద ప్రజల ప్రభుత్వం కాంగ్రెస్ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్,సర్పంచుల పోరం అధ్యక్షులు భాను ప్రకాష్ రెడ్డి,ఉపాధ్యక్షులు బొమ్మన మల్లేశం,పట్టణ అధ్యక్షులుకొమ్మాట బాబు, పంజామహేందర్ సర్పంచులు మంజుల రమేష్,సరిత మధుసూదన్ రెడ్డి,సుశీల సురేష్,ఉప సర్పంచులు ఆకుల మహేందర్,నాజం,ప్రవీణ్, రాములు,నాయకులు మధు,వినోద్ నాయక్, వై.వెంకటేశం,పంజా బాబు నీలం కనకరాజు శ్రీనివాస్ నాయక్,ప్రవీణ్ రెడ్డి రవీందర్ రెడ్డి బోయినిచంద్రం దేవేందర్ నర్సింలు అశోక్ మహేందర్ అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా కల్లూరు మునిసిపాలిటీలో మొత్తం 20 వార్డులు గెలిచిన కౌన్సిలర్లు




**ఖమ్మం,ఫిబ్రవరి13(సూర్యరేఖ)** కాంగ్రెస్ పార్టీ నుండి కౌన్సిలర్ అభ్యర్థులుగా 12 మందిని గెలుపొందినారు.బీఆర్ఎస్ పార్టీ నుండి 7 మంది అభ్యర్థులు గెలుపొందారు.16వ వార్డు నుండి స్వతంత్ర అభ్యర్థిగా ఉబ్బన రాంబాబు గెలుపొందారు.1వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జిల్లెల స్వాతి కాంగ్రెస్ 92 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.2వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి బీరెల్లి మాధవరావు137 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.3వ వార్డు దాసరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సుధారాణి 7ఓట్ల మెజార్టీతో గెలుపొందారు.4వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి భూక్య రాంబాయి 115 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 5వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి శీలం కోటేశ్వరి 232 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 6వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి బానోత్ మారోని 246 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.7వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి ధరావత్ మోహన్ నాయక్ 4 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. 8వ వార్డు బీఆర్ఎస్ అభ్యర్థి లక్కినేని రఘు 96 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.9వ వార్డు బీఆర్ఎస్ అభ్యర్థి కళ్యాణపు నవ్య 41ఓట్ల మెజార్టీతో గెలుపొందారు.10వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి పెద్దబోయిన లక్ష్మీనరసింహారావు 42ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.11వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి కృష్ణంశెట్టి లక్ష్మి విజయం 51ఓట్ల మెజార్టీతో గెలుపొందారు.12వ వార్డు మహమ్మద్ ఇస్మాయిల్ బీఆర్ఎస్ అభ్యర్థి99 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.13వ వార్డు బీఆర్ఎస్ అభ్యర్థి దారాల చిన్నలక్ష్మి 52 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 14వ వార్డు సయ్యద్ రేష్మ బీఆర్ఎస్ అభ్యర్థి 181 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 15 వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి యాస నాగమణి 76 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.16వ వార్డు ఇండిపెండెంట్ అభ్యర్థి ఉబ్బన రాంబాబు 66 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.17వ వార్డు బీఆర్ఎస్ అభ్యర్థి కనపర్తి శ్యామల 24 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.18వ వార్డు పెదకండి కృష్ణయ్య బీఆర్ఎస్ అభ్యర్థి 66 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.19వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కంభంపాటి రాధా 119 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు.20వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గుండ్ల పుల్లారావు 32 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు

# ఎల్లంపేట మున్సిపాలిటీలో బీఆర్ఎస్ హవా

**12వార్డులలో జయ కేతనం ఎగరవేసిన బీఆర్ఎస్**







**మేడ్చల్,ఫిబ్రవరి13(సూర్యరేఖ)** ఎల్లంపేట మున్సిపాలిటీ ఎన్నికలలో శుక్రవారం వెలువడిన ఫలితాల్లో బీఆర్ఎస్ పార్టీ12 స్థానాలలో గెలిచి చైర్మన్ సీటు దక్కించుకుంటుంది. మున్సిపాలిటీ లో 24వార్డులు ఉండగా ఇందులో 12 వార్డులలో బీఆర్ఎస్ పార్టీ,8 వార్డులను కాంగ్రెస్ పార్టీ,నాలుగు వార్డులను బిజెపి గెల్చుకుంది. వార్డుల వారిగా 1వ వార్డులో మామిళ్ళ బాలమణి కాంగ్రెస్ అభ్యర్థిని,2వ వార్డులో బిజెపి అభ్యర్థిని భూక్య శారద నాయక్,3వ వార్డులో గూడూరు విజయలక్ష్మి మాధవరెడ్డి,కాంగ్రెస్ అభ్యర్థి విజయ సాధించారు. 4 వార్డ్ లో కాంగ్రెస్ అభ్యర్థి శాంతిరాజు,5వ వార్డులో సునావత్ పార్వతి తార్యనాయక్,కాంగ్రెస్ అభ్యర్థిని గెలుచుకోగా,6వ వార్డు బిజెపి అభ్యర్థిని గుమ్మడిదల మహేశ్వరి,7వ వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థి బందెల కుమార్,8వ వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి లవుడియా శ్రీదేవి రమేష్ నాయక్,9వ వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి మాలోతు రజిత,10 వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి శ్రీలత రమేష్,11వ వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి గోసిక అఖిల విజయం సాధించారు.12వ వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి కల్పనా మాణిక్యరావు, 13వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి సార ముత్యాలగౌడ్,14వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి ఎర్రవల్లి విగ్నేశ్వర్ రెడ్డి,15వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి వేణుగౌడ్,16 వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి సురేష్ రెడ్డి,17వ వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి దాడి నరసింహ,18వ వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి ఓం ప్రకాష్ గౌడ్,19వ వార్డులో బిజెపి అభ్యర్థి మేకల రజిత దేవేందర్ రెడ్డి,20వ వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి కత్తి వరలక్ష్మి సురేందర్,21వ వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి చినోళ్ల భాస్కర్ 22వ వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థిని సద్ది నిషితరెడ్డి విజయం సాధించారు. 23వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి మహమ్మద్ అరీఫ్,24వ వార్డులో బిజెపి అభ్యర్థి వాచపల్లి అర్చన విజయం సాధించింది.గెలిచిన అభ్యర్థులు ఈనెల 16న మున్సిపల్ చైర్మన్ ఎన్నికలతో పాటు అభ్యర్థుల ప్రమాణస్వీకారం ఉంటుందని అధికారులు తెలియజేశారు.

## ప్రజల దాహార్తి తీర్చడమే ప్రధాన లక్ష్యం..

**గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా..**

**రాంపూర్ సర్పంచ్ నెల్లి సంగమేశ్వర్**



**కొల్చారం,ఫిబ్రవరి13(సూర్యరేఖ)** అభివృద్ధి దిశగా గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని రాంపూర్ సర్పంచ్ నెల్లి సంగమేశ్వర్ అన్నారు.ప్రజల దాహార్తి తీర్చడమే నా లక్ష్యమని సర్పంచ్ నెల్లి సంగమేశ్వర్ తెలిపారు.ఈ సందర్భంగా శుక్రవారం కొల్చారం మండల పరిధిలో రాంపూర్ గ్రామంలో నాలుగో వార్డులో తాగునీరు సమస్య ఉండడంతో సర్పంచ్ తన ఇంటి వద్ద ఉన్న స్థలంలో బోరు వేసి ప్రజల దాహార్తి తీర్చేందుకు బోరు మోటర్ ను వేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ. ప్రజల సమస్యలపై తను అహర్నిశలుగ కృషి చేస్తానని పేర్కొన్నారు.గ్రామ అభివృద్ధి తన లక్ష్యమని పేర్కొన్నారు.10 రోజుల్లో గ్రామంలో పెద్దమ్మతల్లి నాలుగవ వార్షికోత్సవం పండగ ఉండడంతో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా ప్రతి సమస్యను పరిష్కరిస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పోచయ్య, గంగరాజు మధు,మల్లేశం,రాముతో పాటు గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## రూ.10 కోట్ల ఆక్రమిత 1000 గజాల పార్క్ స్థలాన్ని హైడ్రా స్వాధీనం..




**నాంపల్లి,హైదరాబాద్,ఫిబ్రవరి13 (సూర్యరేఖ)** ప్రభుత్వ స్థలంలో ఎంతటి వారు పాగా వేసిన వదిలేది లేదని హైడ్రా ఖైరతాబాద్ జోన్ ఇన్స్పెక్టర్ నర్సింహా రావు తన సిబ్బందితో చేరుకొని స్థలంలో ఉన్న వ్యక్తులను వారి సామాన్లను తొలగించి,స్థలం చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి జీహెచ్ఎంసీ పార్కు స్థలంగా పేర్కొంటూ బోర్డును ఏర్పాటు చేశారు.స్థానిక ఏజీ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు తమ కాలనీకి చెందిన పార్కు స్థలంలో కొందరు వ్యక్తులు తిష్ట వేసి కబ్జా చేసారని,గతంలో కోర్టులో కేసు వేశారు. తాజాగా హైడ్రాకు ఫిర్యాదు చేయడంతో స్థలానికి సంబంధించిన పూర్తి వివరాలు సేకరించి చర్యలకు ఉపక్రమించారు.వివరాల్లోయికి వెళితే.. గుడిమల్కాపూర్ డివిజన్ పరిధి తాళ్ళగడ్డ ప్రాంతంలోని హనుమాన్ ఆలయానికి ఆనుకొని సుమారు వెయ్యి గజాలకు పైగా ఉన్న స్థలంలో కొంత భాగం హనుమాన్ ఆలయానిది కాగా మిగతాది జీహెచ్ఎంసీ పార్కు స్థలం..కొన్ని సమత్సరాలనుండి రామక్రిష్ణ అనే వ్యక్తి ఆస్థలాన్ని తనదిగా పేర్కొంటూ అద్దెలు వసూలు చేస్తున్నాడు.ఈ స్థలం తనదిగా పేర్కొంటున్న రామక్రిష్ణ అనే వ్యక్తి తగిన ఆధారాలు చూపలేకపోయినట్లు అధికారులు తెలిపారు.ఆ1000 గజాల పార్క్ స్థలం హైడ్రా స్వాధీనం చేసుకొంది.

## ఈనెల 16వరకు ఎన్నికల కోడ్ అమలులో ఉంటుంది..



**సిఐ అద్దాని సత్యనారాయణ**

**మేడ్చల్,ఫిబ్రవరి13 (సూర్యరేఖ)** ఎల్లంపేట్ మున్సిపాలిటీకి సంబంధించిన ఎన్నికల ప్రక్రియ ఇంకా కొనసాగుతున్నందని మేడ్చల్ సిఐ అద్దాని సత్యనారాయణ అన్నారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఇంకా అమలులో ఉందని గెలుపొందిన అభ్యర్థులు గాని లేదా వారి అనుచరులు గాని ఎటువంటి విజయోత్సవ ర్యాలీలు సమ్మేళనాలు నిర్వహించరాదని అన్నారు.ఈ ఎన్నికల నియమావళి 16వ తారీకు మధ్యాహ్నం 12 గంటల వరకు ఉంటుందన్నారు.ఎల్లంపేట మున్సిపల్ చైర్మన్ ఎన్నిక జరిగేంత వరకు కోడ్ అమలులో ఉంటుందని అప్పటివరకు ఎటువంటి కార్యక్రమాలు నిర్వహించకూడదన్నారు.ఎవరైనా కోడ్ ని ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు.

## బెల్లంపల్లిలో 'హంగ్' సెన్సేషన్..

**మున్సిపల్ పీఠం కోసం ఉత్కంఠ పోరు ఇండిపెండెంట్లే కింగ్‌మేకర్లు**







**బెల్లంపల్లి,ఫిబ్రవరి 13 (సూర్యరేఖ)** బెల్లంపల్లి మున్సిపాలిటీలో రాజకీయ సమీకరణాలు ఆసక్తికరంగా మారాయి.34 వార్డుల ఫలితాల్లో ఏ పార్టీకి స్పష్టమైన మెజారిటీ రాకపోవడంతో మున్సిపల్ పాలనపై ఉత్కంఠ నెలకొంది.ఫలితాల ప్రకారం కాంగ్రెస్ 14 వార్డులు,బీఆర్ఎస్ 14 వార్డులు సమానంగా గెలుచుకోగా ఇండిపెండెంట్లు 5వార్డుల్లో విజయం సాధించారు.బీజేపీ 1వార్డుతో సరిపెట్టుకుంది. మున్సిపల్ పీఠాన్ని కైవసం చేసుకోవడానికి అవసరమైన మ్యాజిక్ ఫిగర్ దాటలేకపోవడంతో 'హంగ్' పరిస్థితి ఏర్పడింది. దీంతో అధికార కుర్చీ కోసం రెండు ప్రధాన పార్టీల మధ్య చర్చలు,సంప్రదింపులు వేగం పుంజుకునే అవకాశముందని రాజకీయ వర్గాలు చెబుతున్నాయి. ఇండిపెండెంట్లపై అందరి చూపుఈ పరిస్థితుల్లో ఐదుగురు ఇండిపెండెంట్ కౌన్సిలర్లు కీలకంగా మారారు. వారిలో ఎవరి మద్దతు ఎవరికి లభిస్తుందనే దానిపై మున్సిపల్ చైర్మన్ పదవి ఆధారపడి ఉంది. బెల్లంపల్లిలో ఇండిపెండెంట్లు 'కింగ్‌మేకర్లు'గా మారడం ప్రాధాన్యత సంతరించుకుంది.కొనసాగే ఉత్కంఠఇప్పటికే ప్రధాన పార్టీల నేతలు ఇండిపెండెంట్లతో సంప్రదింపులు ప్రారంభించినట్లు సమాచారం. మున్సిపల్ పీఠం ఎవరి ఖాతాలో పడుతుందో అన్న ఆసక్తి పట్టణ ప్రజల్లో నెలకొంది. మొత్తానికి బెల్లంపల్లి మున్సిపల్ రాజకీయాల్లో హంగ్ హైడ్రామా మొదలైంది. ఇండిపెండెంట్ల నిర్ణయం ఎటు తేలుతుందో చూడాలి!

# బెల్లంపల్లి,లో ఓట్ల లెక్కింపు పరిశీలించిన సబ్ కలెక్టర్ మనోజ్





**బెల్లంపల్లి,ఫిబ్రవరి13 (సూర్యరేఖ)** బెల్లంపల్లి మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను సబ్ కలెక్టర్ పరిశీలించారు.కౌంటింగ్ కేంద్రాన్ని సందర్శించి ఓట్ల లెక్కింపు విధానాన్ని సమీక్షించారు.బ్యాలెట్ పత్రాలను అభ్యర్థుల ప్రతినిధుల సమక్షంలో వర్గీకరిస్తూ లెక్కింపు చేపడుతున్న తీరును ఆయన పరిశీలించారు.ప్రతి ఓటును జాగ్రత్తగా లెక్కిస్తూ పారదర్శకంగా ప్రక్రియ కొనసాగుతున్నదని అధికారులను అడిగి తెలుసుకున్నారు.కౌంటింగ్ హాల్లో భద్రతా ఏర్పాట్లు, టేబుళ్ల ఏర్పాటు,సిబ్బంది పనితీరు తదితర అంశాలను సమీక్షించి అవసరమైన సూచనలు చేశారు.ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో లెక్కింపు పూర్తిచేయాలని అధికారులకు ఆదేశించారు.ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మనోజ్ ఓట్ల లెక్కింపు ప్రక్రియను ప్రత్యక్షంగా పరిశీలించారు.

# క్యాతన్ పల్లి పురపోరులో కారు జోరు





## కలిసొచ్చిన సీపీఐ,బారాస పొత్తు

**రామకృష్ణాపూర్ ఫిబ్రవరి 12(సూర్యరేఖ)** క్యాతన్ పల్లి పురపాలక సంఘం సాధారణ ఎన్నికల్లో భాగంగా సిపిఐ పార్టీతో కలిసి భారతీయ రాష్ట్ర సమితి పార్టీ విజయడంకా మ్రోగించింది.శుక్రవారం రామకృష్ణాపూర్ పట్టణంలోని సూపర్ బజార్ ఏరియాలో గల ఆర్కెసిఓఏ.క్లబ్ లో క్యాతన్ పల్లి మున్సిపాలిటీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను ఎన్నికల సిబ్బంది చేపట్టారు. మొత్తం22 వార్డులకు ఎన్నికలు నిర్వహించగా. కాంగ్రెస్ పార్టీ 22స్థానాల్లో పోటీ చేయగా కేవలం 7మాత్రమే గెలుపొందగా.. సిపిఐ పార్టీతో పొత్తు కలిసొచ్చిన బీఆర్ఎస్ పార్టీ 15 స్థానాల్లో పోటీచేయగా 10 స్థానాలు కైవసం చేసుకుంది. ఏడు స్థానాల్లో పోటీ చేసిన సిపిఐ పార్టీ 4 స్థానాలు గెలుపొందగా,ఒక ఇండిపెండెంట్ అభ్యర్థి గెలుపొందాడు. 22వార్డుల్లో గెలుపొందిన అభ్యర్థుల వివరాలు ఇలా ఉన్నాయి.1వ వార్డు కొడగోని సాంబయ్యా సిపిఐ,2వ వార్డు పుల్లూరు తిరుమల కాంగ్రెస్,3వ వార్డు మంతెన మల్లమ్మ కాంగ్రెస్,4వ వార్డు జంజీపల్లి శశి బిఆర్ఎస్,5వ వార్డు దాముఖ శిరీష కాంగ్రెస్,6వ వార్డు అభ్యర్థి మద్దెల శంకర్ సీపీఐ, 7వ వార్డు గుర్రం శ్రీనివాస్ స్వతంత్ర అభ్యర్థి (కాంగ్రెస్ రెబల్),8వ వార్డు ముని సీపీఐ,9వ వార్డు బీమా మల్లేష్ కాంగ్రెస్,10వ వార్డు వీణవంక శ్రీనివాస్ బిఆర్ఎస్,11వ వార్డు భూమాగౌడ్ బిఆర్ఎస్, 12వ వార్డు గొపతి రాజమ్మ కాంగ్రెస్ 13వ వార్డు మంజుల బిఆర్ఎస్,14వ వార్డు రాజశేఖర్ బిఆర్ఎస్,15వ వార్డు రాన సతీష్ బిఆర్ఎస్ 16వ వార్డు కృపానందం బిఆర్ఎస్ 17వ వార్డు సంధ్య రాణి బిఆర్ఎస్,18 వార్డు పల్లె శ్రీలత కాంగ్రెస్,19వ వార్డు రంగ లక్ష్మీ బిఆర్ఎస్,20వ వార్డు కొత్తూరు ప్రభాకర్ కాంగ్రెస్, 21వ వార్డు స్వర్ణలత బిఆర్ఎస్,22వ వార్డు మిట్టపల్లి సరిత సిపిఐలు గెలుపొందారు. వీరికి ఎన్నికల అధికారులు ధ్రువ పత్రాలను అందజేశారు.

# రాయికల్ మున్సిపల్ ఎన్నికల్లో అతిపెద్ద పార్టీగా బిజెపి ఘనవిజయం





**రాయికల్,ఫిబ్రవరి13(సూర్యరేఖ)** జగిత్యాల జిల్లా రాయికల్ మున్సిపాలిటీలో మొత్తం 12 వార్డులు ఎన్నికలు జరగక,అందులో వార్డుల వారీగా,ఓట్ల వారీగా తోపారపు ప్రశాంతి ఆశన్న కోడలు-బిజెపి 490,కటకం రవీందర్- బిఆర్ఎస్ 529,భూక్యా రాకేష్ కాంగ్రెస్ 520,తురుగా సౌజన్య-శ్రీధర్ బిఆర్ఎస్ 702,భూమేష్-బిజెపి 368,వేముల మౌనిక-బిజెపి 314,ఎలిగేటి అనిల్ లతికా-బిఆర్ఎస్ 565,పల్లొండ గంగాధర్- కాంగ్రెస్ 379,నాగరాజు మహేశ్వరి బత్తిని- ఇండిపెండెంట్-478,మచ్చ గంగ లక్ష్మి-కాంగ్రెస్ 488,పురె శ్రీధర్-బిజెపి379, కల్లెడ ధర్మపురి- బిజెపి449 ఓట్లతో గెలుపొందారు. ఇందులో బిజెపి ఐదు స్థానాలు,కాంగ్రెస్ మూడు స్థానాలలో బీఆర్ఎస్ మూడు స్థానాలు, ఇండిపెండెంట్ జీవన్ రెడ్డి వర్గం ఒక స్థానం గెలుపొందారు.ఏ పార్టీకి పూర్తి మెజార్టీ ఇవ్వని రాయికల్ పట్టణం అతిపెద్ద పార్టీగా బిజెపి అవతరించింది.


## బీజేపీ నాయకత్వంతోనే అభివృద్ధి



వార్డు9 కౌన్సిలర్ గా ఎన్నికైన బిజెపి అభ్యర్థి ప్రభాకర్ యాదవ్ ను సన్మానించిన రాజేంద్రనగర్ బిజెపి నాయకులు,

**రాజేంద్రనగర్,ఫిబ్రవరి13(సూర్యరేఖ)** ప్రజలు భారతీయ జనతా పార్టీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షులు సందీప్ ముదిరాజ్ అన్నారు.రాష్ట్రంలో రాజకీయ శూన్యత ఉందని వివరించారు.శుక్రవారం మొయినాబాద్ మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాలు వెల్లడించారు. అందులో 9వ వార్డు యంకపల్లి గ్రామం బీజేపీ అభ్యర్థి మోదిగొండ ప్రభాకర్ యాదవ్ గెలుపు సాధించారు.ఈ సందర్భంగా విజయం సాధించిన కౌన్సిలర్ ప్రభాకర్ యాదవ్,ను రాజేంద్రనగర్ బిజెపి నాయకులు శాలువాతో ఆయన స్వగృహములో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ...ఎన్నికల ప్రచార కార్యక్రమం తమపై నమ్మకంతో ప్రచారం భాద్యత అప్పగించి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పంతంగి రాజభూపాల్ గౌడ్,మల్లేష్ యాదవ్,ప్రభాకర్ రెడ్డి,లకు,తనతో పాటు ప్రచారంలో పాల్గొన్న నాయకులకు ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎం.వనితరెడ్డి హరికిషన్ జి,సోల్కర్ రెడ్డి,బండారు బాలకృష్ణ,జనరల్ సెక్రటరీ రాజశేఖర్ రెడ్డి,మల్లేష్ చారి,శ్రీనివాస్ రెడ్డి,అంబిక,పద్మావతి,విజయ్ యాదవ్, అల్లి శివ, సుధాకర్ రెడ్డి,షేక్ భాషా,నాయకులు పాల్గొన్నారు.

## భార్య భర్తల ఘనవిజయం..


**రామాయంపేట,ఫిబ్రవరి13(సూర్యరేఖ)** రామయంపేట మున్సిపాలిటీలో అరుదైన రాజకీయ ఘట్టం ఆవిష్కృతమైంది.ఒకే కుటుంబానికి చెందిన భార్యాభర్తలు ఇద్దరూ కౌన్సిలర్లుగా విజయం సాధించి స్థానిక రాజకీయాల్లో ప్రత్యేక ముద్ర వేశారు. ఒకటవ వార్డు నుంచి కాంగ్రెస్ అభ్యర్థి గజవాడ లావణ్య ఘన విజయం సాధించగా,ఏడవ వార్డు నుంచి ఆమె భర్త గజవాడ నాగరాజు కూడా కాంగ్రెస్ తరఫున భారీ మెజార్టీతో గెలుపొందారు.ప్రజల విశ్వాసాన్ని ఇద్దరూ సమానంగా అందిపుచ్చుకోవడం ఈ ఎన్నికల ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. రామయంపేట పట్టణంలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఈ ఫలితాలు కొత్త ఉత్సాహాన్ని నింపాయి.కుటుంబం మొత్తంగా ప్రజాసేవకు అంకితమై పని చేస్తామని,రెండు వార్డుల అభివృద్ధిని సమన్వయంతో ముందుకు తీసుకెళ్తామని గజవాడ దంపతులు స్పష్టం చేశారు. స్థానిక రాజకీయాల్లో భార్యాభర్తలు ఒకేసారి కౌన్సిలర్లుగా ఎన్నిక కావడం అరుదైన పరిణామమని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఎన్నికల ప్రచారంలో ఇంటింటా తిరిగి ప్రజల సమస్యలను విన్న దంపతులు అభివృద్ధే లక్ష్యమని హామీ ఇచ్చారు.అదే విశ్వాసంగా మారి ఓట్ల రూపంలో వ్యక్తమైందని పార్టీ నాయకులు చెబుతున్నారు.పట్టణాభివృద్ధి,మౌలిక సదుపాయాల మెరుగుదల,మహిళా సంక్షేమం,యువత ఉపాధి అవకాశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని గజవాడ లావణ్య పేర్కొనగా ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా పారదర్శక పాలన అందిస్తామని గజవాడ నాగరాజు తెలిపారు. రామయంపేట రాజకీయ చరిత్రలో ఈ విజయం ప్రత్యేక అధ్యాయంగా నిలిచే అవకాశముందని స్థానిక వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. భార్యాభర్తల సమన్వయంతో రెండు వార్డులు అభివృద్ధి బాట పట్టాలని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## మైతాపూర్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఉపన్యాస పోటీలు



**రాయికల్,ఫిబ్రవరి13(సూర్యరేఖ) :**జగిత్యాల జిల్లా రాయికల్ మండలం మైతాపూర్ ఉన్నత పాఠశాలలో సరోజినీ నాయుడు జన్మదినం పురస్కరించుకొని ఆంగ్లభాష దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. సరోజినీ నాయుడు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఉపన్యాస పోటీలు నిర్వహించారు.ఆంగ్ల ఉపాధ్యాయులు కొండూరి రజినీకాంత్ ను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ముక్కాల మోహన్ రెడ్డి,వేముల మధు,కల్వకోట కార్తీక్ లు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్

**బెల్లంపల్లి,ఫిబ్రవరి13(సూర్యరేఖ) :** బెల్లంపల్లిలోని బజార్ ఏరియా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్,రిటర్నింగ్ అధికారి కుమార్ దీపక్ గురువారం సందర్శించి పరిశీలించారు.కౌంటింగ్ కేంద్రంలో ఏర్పాటు చేసిన టేబుళ్లు,సిబ్బంది నియామకం,భద్రతా ఏర్పాట్లు,సీసీ కెమెరాల పర్యవేక్షణ తదితర అంశాలను ఆయన స్వయంగా పరిశీలించారు.మొదటి దశలో బీసీ సంఖ్య 17 వార్డులకు సంబంధించిన ఓట్ల లెక్కింపు ప్రక్రియను కలెక్టర్ సమీక్షించారు.ప్రతి టేబుల్ వద్ద నియమించిన సిబ్బంది నిబంధనల ప్రకారం పారదర్శకంగా కౌంటింగ్ నిర్వహించాలని ఆదేశించారు. అభ్యర్థులు లేదా వారి ఏజెంట్లు ఏవైనా అభ్యంతరాలు వ్యక్తం చేసిన పక్షంలో వెంటనే పరిష్కరించాలని సూచించారు.కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో,ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పకడ్బందీగా కొనసాగుతోందని తెలిపారు.భద్రతా పరంగా తగిన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు చెప్పారు.తుది ఫలితాలను వేగవంతంగా ప్రకటించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.కౌంటింగ్ కేంద్రం వద్ద అభ్యర్థులు,వారి ప్రతినిధులు అధికారుల సమక్షంలో ఓట్ల లెక్కింపు సజావుగా కొనసాగుతోంది.

